# సెంటిమెంట్

## -చెన్నూరి రాంబాబు

వెంకట్రావు ఎంత మంచివాడో అంత సెంటిమెంట్ మనిషి. తను సెంటిమెంట్ సెంటులో మునిగి తేలుతున్నా మట్టి వాసనను ప్రేమించే మనిషి. మనిషికి మరో సాయం అవసరం వుంటే మాత్రం అందరికన్నా ముందుండే మనిషి. ఇంత మంచి మనిషిని ఒక్క విషయంలో ఒప్పించడంలో మా కొలీగ్స్ అందరం ఫెయిలవుతున్నాం. ఇంతకీ అదేమంత పెద్ద విషయంకాదు. మాదో ప్రభుత్వ కార్యాలయం.

గత మూడేళ్ళుగా ప్రతి అక్టోబర్ ఫస్ట్‌కి మా ఆఫీస్‌లో ఒక రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నాం. అక్టోబర్ ఫస్ట్ అంతర్జాతీయ స్వచ్ఛంద రక్తదాన రోజు కావడం ఆనవాయితీగా మారింది. రక్తాన్నివ్వడం అంటే చాలామంది భయపడుతూ వుంటారు. ఆఫీసంతా కదలి వస్తున్నా కదలిక లేనిది మా వెంకట్రావులోనే. అతన్ని ఈసారైనా మీరు రక్తదానానికి ఒప్పించాలన్న వత్తిడి మా మీద పడింది.

"ఇదిగో రామారావ్! వెంకట్రావుని ఎలాగైనా ఒప్పించవయ్యా. పైగా అతను నీకు బాగా ఫ్రెండు" నిష్టూరంగా అన్నాడు మా అక్కౌంటెంట్ సాల్మన్.

"అతను రక్తం ఇవ్వడంలేదన్న దానికన్నా ఇవ్వకపోవడానికి ఏ సెంటిమెంట్ అడ్డొచ్చిందో తెలుసుకోవాలని అందరికీ ఇంట్రెస్టు" అసలు కారణాన్ని విశ్లేషించాడు స్టోర్ కీపర్ సీతాపతి.

"మళ్ళీ అక్టోబర్ వస్తోంది. ఈసారి ఎలాగైనా ఆఖరికి వెంకట్రావుని బతిమాలైనా రక్తం ఇవ్వడానికి ఒప్పించాల్సిందే" అందరి తరఫునా నిర్ణయాన్ని ప్రకటించాడు క్యాషియర్ రాఘవ.

"వెంకట్రావుని ఒప్పించే బాధ్యత మన రామారావుదే" చర్చకు తెర దించేసాడు మా అక్కౌంటెంట్. ఇంతకుముందే వెంకట్రావుతో ఈ విషయం గురించి అడిగి ఫెయిల్ అయ్యానని వీళ్లకు చెప్పలేకపోయాను. అతని రియాక్షన్ అంత ఉత్సాహంగా లేకపోవడం ఒక కారణం. అప్పటి అతని మాటలు నాకింకా గుర్తున్నాయి.

"ప్లీజ్ రామారావ్! ఈ విషయం గురించి నన్ను మళ్లీ అడక్కు" మళ్లీ ఇంకోసారి ఏ మొహం పెట్టుకుని అడగను.

***

"హలో...హలో...నిన్నే ఎక్కడున్నావు? ఇందాకటి నుంచీ నీ ఎదురుగుండానే ఉన్నాను" బిగ్గరగా నవ్వుతున్న వెంకట్రావు నవ్వు నిజంగానే నా ఆలోచనలకు స్పీడ్ బ్రేకయింది. అయినా వెంకట్రావు నా సమాధానం కోసం ఎదురు చూడలేదు.

"ఈసారైనా బ్లడ్ డొనేషన్ కేంప్‌లో నేను రక్తం ఇస్తున్నానా లేదా అనేగా నీ ఆలోచన?"

"అయినా నేను ఒక్కణ్ని ఇవ్వకపోతే వచ్చే నష్టమేముంది?" తిరిగి తనే అన్నాడు.

నా మౌనాన్ని అర్థం చేసుకున్నట్లున్నాడు వెంకట్రావు. "పద అలా వెళ్దాం"

మేము ఎప్పుడూ వెళ్లే రెస్టారెంట్‌కెళ్లాం.

"నాకు తెలుసు. ప్రాణాన్ని నిలబెట్టే రక్తాన్ని ఇవ్వడంలో ఒక తృప్తి వుంది. మీరందరూ వూహించినట్టే నాకో సెంటిమెంట్ వుంది. అదేమిటో కనీసం నీకైనా చెబుతాను"

వెంకట్రావు ఇంత నాటకీయంగా మొదలుపెడతాడనుకోలేదు.

"నేను డిగ్రీ చదువుతున్న రోజుల్లో శ్యామ్ అని నాకో ఫ్రెండ్ ఉండేవాడు. ఇద్దరం చాలా క్లోజ్‌గా ఉండేవాళ్లం. అప్పుడే డిగ్రీ పూర్తయిన రోజులు. ఉద్యోగం గురించి పెద్దగా చింతలేని రోజులు. ఒక రోజు మేమిద్దరం రోడ్డుమీద నడుస్తుంటే వాడినో కారు గుద్దింది. పరుగు పరుగున హాస్పిటల్‌కు తీసుకెళ్లాం. ఇప్పటిలాగా ఇన్ని సౌకర్యాలు లేనిరోజులు. డాక్టర్లు వాణ్ని రక్షించడానికి విశ్వప్రయత్నాలు చేసారు. అప్పుడు వాడికి రక్తం ఎక్కించాల్సి వచ్చింది. లక్కీగా వాడి గ్రూప్, నా గ్రూప్ ఒక్కటే 'ఎబి' పాజిటివ్. పైగా అది రేర్ బ్లడ్ గ్రూప్. నేనే ముందుకొచ్చి నా రక్తాన్నిచ్చాను"

ఇప్పుడు వెంకట్రావు నిరాసక్తత ఎందుకో నాకర్థం అవడం మొదలయింది.

"ఇంతకీ మీ శ్యాం బ్రతికాడా?" అనుమానంగా అడిగాను.

"బ్రతికితే గొడవేముంది? నా రక్తమిచ్చిన గంటలోనే పోయాడు" వెంకట్రావు కళ్లల్లో ఇంకా బాధ కనిపిస్తోంది. రక్తం ఇవ్వడం అనే విషయానికి అతనెందుకు దూరంగా వుంటున్నాడో అర్థమైంది.

"నీకు తెలుసుగా నాకు సెంటిమెంట్ల పట్టింపు ఎక్కువని. అప్పట్నుంచి మళ్లీ ఎప్పుడూ రక్తాన్నివ్వలేదు. నాకు తెలుసు మీరందరూ ఎలాగైనా నాచేత రక్తదానం చేయించాలని పట్టుదలతో ఉన్నారని. అయినా సరే నా సెంటిమెంట్ నమ్మకానికి బ్రేక్‌వేసి నేను కూడా అందరితోపాటు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తాన్నిస్తాను సరేనా" నా ఇబ్బందిని అర్థం చేసుకుని వెంకట్రావు ఇచ్చిన హామీతో నా మనసు ఎక్కడికో వెళ్లిపోయింది.

***

"ఈసారి వెంకట్రావు కూడా బ్లడ్ క్యాంప్‌లో పాల్గొంటున్నాడహో..." రక్తదాన శిబిరం నిర్వాహక బృందానికి హుషారుగా ప్రకటించాను ఈ వార్తని.

"అవునా?"

"నిజమా?" ఇవి అందరి వ్యాఖ్యలు. ఈ అక్టోబర్ ఒకటి మాకందరికీ ఒక మరపురాని రోజు అని మా అక్కౌంటెంట్ సాల్మన్ వ్యాఖ్యానించాడు. రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా వచ్చిన జిల్లా కలెక్టర్ మమ్మల్ని ఎంతగానో అభినందించారు.

***

ఆ తరువాత ఎవరి రొటీన్‌లో వాళ్లు పడిపోయాం. ఆ సమయంలో ఆసుపత్రి నుంచి ఫోన్ వచ్చింది. వెంకట్రావుని ఒకసారి వచ్చి కలవమన్నారని ఆ ఫోన్ సారాంశం. హాస్పిటల్ వాళ్ళు ఎందుకు పిలిచారు? ఈలోగా వెంకట్రావుకి ఎవరో ఆ వార్త చేరవేసారు. అసలు విషయమేమిటో వెంకట్రావుని కలసి తెలుసుకోవాలని అనుకునేలోపు కొన్నిరోజులు గడిచిపోయాయి.

మా మిత్ర బృందం మళ్లీ సమావేశమయింది.

"రామారావు! నువ్వోసారి వెంకట్రావుని కలిస్తే బావుంటుంది" సాల్మన్ అన్నాడు.

"అసలు ఏం జరిగి వుంటుంది? మనం కనీసం హాస్పిటల్ వాళ్లనన్నా అడిగితే నయం" అన్నాడు సీతాపతి.

అప్పుడు చెప్పాను "బ్లడ్ శాంపిల్‌కి సంబంధించిన విషయాలు ఎవ్వరైతే రక్తం ఇచ్చారో వాళ్లకి మాత్రమే చెబుతారు"

"ఇంతకీ ఏమై వుంటుంది? రక్తంలో ఏదైనా తేడా వచ్చి వుంటుందా?"

అందరం ఏదయితే ఆలోచిస్తున్నామో దాని గురించే అన్నాడు రాఘవ. అసలు ఏమయిందో వెంకట్రావు ఇంటికి వెళ్లి కనుక్కోమని తీర్మానించి ఆ బాధ్యతను నాకప్పగించారు.

***

వెంకట్రావు ఇంటికి అప్పుడప్పుడు వెళుతూ

ఉంటాను కాబట్టి పెద్ద కష్టం లేకుండా వెళ్లాను. నేను వెళ్లేసరికి వెంకట్రావు దాదాపుగా గుర్తు పట్టలేనంతగా మారిపోయాడు. పెరిగిన గడ్డం...దిగులు నిండిన మొహం.

"వెంకట్రావు! ఏమయింది అలా వున్నావు?"

"ఏమోనండీ ఏం మాట్లాడరు. శూన్యంలోకి చూస్తారు. నాకు భయమేసి మావాళ్లకు కబురుపెట్టాను. వాళ్లకోసం చూస్తున్నాను" వాళ్లావిడంది.

నాకు షాక్ తగిలినట్టయింది విషయం ఇంత సీరియస్సా? వెంటనే వెంకట్రావు గురించి వాకబు తారేమోననిపించింది. వెంకట్రావుకి అదే విషయం చెప్పి మా బృందానికి ఫోన్ చేసాను. అందరం అర గంటలో హాస్పిటల్‌కు చేరుకోవాలనుకున్నాం.

★★★

"రండి...రండి...నేనే మిమ్మల్ని కాంటాక్ట్ చేద్దామనుకుంటున్నాను"

బ్లడ్ బ్యాంక్ ఆఫీసర్ మాట మా బిపి మరింత పెంచింది.

"ఏమయింది డాక్టర్! మేటర్ ఇంకా ముదిరిందా?" వెంకట్రావు గొంతులో జీర.

యింది. అది తెలిసేలోపల మావాళ్ళు వెంకట్రావు గారిని పిలిపించి మారిపోయిన శాంపిల్ రిపోర్ట్‌ని ఆయనవిగా చెప్పారు. వెంకట్రావుగారి అసలు రక్తాన్ని మళ్లీ పరీక్షించాం. ఆయన రక్తం పర్‌ఫెక్ట్‌గా ఉంది. హెచ్ఐవి లేదు. ప్లీజ్ ఈ పొరపాటుకు మమ్మల్ని క్షమించండి" అన్నాడు.

మళ్లీ ఆయనే అన్నారు.

"వెంకట్రావుగారి మానసికవేదన నేను అర్థం చేసుకోగలను. ఈ విషయం మీరు ఎవరితోనైనా అంటే మా పరువు దెబ్బతింటుంది. దయచేసి



చేయకపోవడం చాలా పొరపాటు అనిపించి గిల్టీగా ఫీలయ్యాను. ఇక లాభంలేదని వెంకట్రావుని బయల్దేరదీసాను. ఇద్దరం మా ఫేవరేట్ స్పాట్‌కి వచ్చాం. "ప్లీజ్ వెంకట్రావు! అసలేం జరిగిందో చెప్పు" బాధపడుతూ అడిగాను.

"ఏం చెప్పమంటావు? నాకు హెచ్ఐవి పాజిటివ్ అని రక్తపరీక్షలో తేలిందని హాస్పిటల్ వాళ్లు చెప్పారు. నీకు తెలుసు...నాకు ఎలాంటి చెడు అలవాట్లు లేవు. అన్ని విషయాల్లోనూ జాగ్రత్తగా ఉంటాను. ఎందుకిలా జరిగిందో అర్థం కావడం లేదు" నా మనస్సు మొద్దుబారిపోయింది.

"ఈ విషయం ఇంకా ఇంట్లో ఎవరికీ చెప్పలేదు. భవిష్యత్తు ఏమవుతుందో అర్థం కావడం లేదు. నేను హెచ్ఐవి పాజిటివ్ ఎలా అయ్యానో తెలియడంలేదు"

ఏం చేయాలి? ఎందుకిలా జరిగింది?

అసలు హాస్పిటల్‌లోని బ్లడ్ బ్యాంక్ ఆఫీసర్‌ని కలిసి అడిగితే ఏం జరిగిందో, ఏం చేయాలో చెబు

"మీరు మావాడి రక్తపరీక్షలో హెచ్ఐవి అని తేలిందని చెప్పారు. మా అందరికీ ఇది పెద్ద షాక్. అప్పట్నించి అందరం డల్ అయ్యాం. ఇప్పుడు చేయాల్సింది ఏమిటో చెబుతారేమోనని మేమందరం వచ్చాం" అందరి పక్షాన నేనే అన్నాను.

"ఆ...ఆ...ఎగ్జాట్లీ... ఆ విషయం గురించి మేమే మీకొకసారి ఫోన్ చేద్దామనుకుంటుంటే మీరే వచ్చారు"

ఈసారి ఆయన మాటల్లో కూడా టెన్షన్.

"మీకు ఎలా చెప్పాలో తెలియడంలేదు"

"ఏం జరిగిందో మాకు తెలుసు డాక్టర్. మేమేం చేయాలో చెప్పండి. హెచ్ఐవి వెంకట్రావుకి ఏ దశలో వుందో చెప్పండి. అతనేం జాగ్రత్తలు తీసుకోవాలో చెప్పండి" సాల్మన్ చాలా అసహనంగా అన్నాడు.

"అసలు జరిగింది అది కాదు. నిజం చెప్పాలంటే ఆ రిపోర్టు మీ వెంకట్రావు శాంపిల్‌ది కాదు. ఎక్కడో పొరపాటు జరిగి బ్లడ్ శాంపిల్ మారిపో

అర్థం చేసుకుని మమ్మల్ని క్షమించండి" ఆయన సిన్సియర్‌గా అలా క్షమాపణ అడుగుంటే మేం కూడా ఏమీ మాట్లాడలేకపోయాం.

ఒక్కసారిగా వెంకట్రావు వంక చూసాం. తన మొహంలోని చిరునవ్వు మా మనసుల్ని తేలిక పరిచింది. అందరం బయటకు వచ్చాం. అప్పుడు మాట్లాడాడు వెంకట్రావు. "మీకు ముందే చెప్పాను నా సెంటిమెంట్లు నాకున్నాయని. అయినా మీరు వినిపించుకోలేదు.

ఆపద అంచుదాకా వెళ్లి తిరిగొచ్చాను. ఇంతకీ ఏమీలేదని తేలిపోయిందిగా అని మీరనవచ్చు. ప్లీజ్ నా సెంటిమెంట్ నమ్మకాన్ని నన్ను నమ్మనివ్వండి. వచ్చేసారి కేంప్‌లో నన్ను మర్చిపొండి"

వెంకట్రావు సెంటిమెంట్ మాటలు నా నెత్తిమీద మొట్టికాయలు వేసాయి. అంతే...ఎవరమూ సెంటిమెంట్ తీసి గట్టుమీద పెట్టు అని అనలేకపోయాము.

★